నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

అరసవల్లి: ఆదిత్యాలయంలో నిత్యాన్నదాన పథకానికి చల్లవానిపేటకు చెందిన అల్లు వెంకటరావు జ్ఞాపకార్థం ఆయన భార్య పద్మావతి శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు.

వలంటీర్లు ప్రభుత్వానికి వారధులు


పురస్కారాలు పొందిన గ్రామ వలంటీర్లతో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న అంబటి శ్రీనివాస్

రణస్థలం: గ్రామ వలంటీర్లు ప్రభుత్వ వారధుల ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగ డాం మండలాలకు చెందిన సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లకు సన్మానం చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిన్నింటి సాయికుమార్, లంకపల్లి ప్రసాద్, జెడ్పీటీసీ టొంపాల సీతారాం, మీసాల సీతంనాయుడు, కాయల రమణ, ఎంపీపీ మొదలవలస చిరంజీవి, రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకటరమణ, మహంతి పెద్దరామినాయుడు, దన్నాన రాజీనాయుడు, బూరాడ వెంకటరమణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: బైరి సచివాలయంలో ఎంపీపీ అంబటి నిర్మల ఆధ్వర్యంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, జీఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి పి.వాసుదేవరావు, ఎంపీడీఓ రఘు పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం


గోసాంలో నేలకొరిగిన అరటిచెట్లు

లావేరు/రణస్థలం/జి.సిగడాం: నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులు పంటలకు తీరని నష్టం మిగిల్చాయి. లావేరు మండలం లింగాలవలస, లావేటిపాలేం, కేశవరాయునిపురం, లావేరు, గోవిందపురం, భరిణికాం, వెంకటాపురం, పోతయ్యవలస తదితర గ్రామాల్లో అరటి చెట్లు నేలమట్టమయ్యాయి. ఆర్‌బీకే అగ్రికల్చర్ అసిస్టెంట్లు నేలమట్టమైన అరటి పంటను పరిశీలించారు. జి.సిగడాం మండలం నాలుగు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులకు నేలమట్టమైన అరటి పంటను ఉద్యానవనశాఖ అధికారి అనుషా శనివారం పరిశీలించి నష్టం అంచనా వేశారు. పున్నాం, ఉల్లివలస, రౌతుపేట, ఎల్లయ్యపేట, సంతవురిటి, మర్రివలస, బాతువ, ఎందువ, నడిమివలస గ్రామాల్లో భారీగా మామిడికాయలు నేలరాలాయి.పున్నాం, ఉల్లివలస, రౌతుపేట, ఎల్లయ్యపేట, బూటుపేట, ముషినివలస, సర్వేశ్వరపురం గ్రామాల్లో పంటను పరిశీలించారు. రణస్థలం మండలం గోసాం తదితర గ్రామాల్లో అరటిపంట భారీగా నేలకొరిగింది. ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టం వివరాలు సేకరిస్తున్నారు.

మంత్రి ధర్మాన పుట్టిన రోజు వేడుకలు నేడు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

శ్రీకాకుళం అర్బన్: మంత్రి ధర్మాన ప్రసాదరావు పుట్టిన రోజు వేడుకలను ఆదివారం శ్రీకాకుళం టౌన్‌హాల్‌లో నిర్వహించనున్నామని, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులంతా విచ్చేసి జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అంధవరపు సూరిబాబు, డాక్టర్ దానేటి శ్రీధర్, ఎన్ని ధనుంజయరావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం టౌన్‌హాల్‌లో ధర్మాన జన్మదిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మండవిల్లి రవి, ఎం.వి.స్వరూప్, కె.ఎల్.ప్రసాద్, ఊన్న నాగరాజు, సుంకరి కృష్ణ, నక్క రామరాజు, ఎంఎ బేగ్, అంధవరపు రమేష్, జె.ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌కు డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ అందుకుంటున్న మోహన్

అరసవల్లి: అరసవల్లిలో ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఇంజరాపు మోహన్ సేవలను గుర్తిస్తూ విశాఖకు చెందిన సెయింట్ పాల్స్ థియోలాజికల్ కళాశాల విద్యాసొసైటీ శనివారం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. పేదల డాక్టర్‌గా పేరుగాంచిన మోహన్ కరోనా సమయంలో వందలాది మందికి వైద్యసేవలు అందించి ఆసరాగా నిలిచారు.

ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు ప్రారంభం


ర్యాలీ ప్రారంభిస్తున్న కమిషనర్ చల్లా ఓబులేసు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ) : శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) సెంటర్లను కమిషనర్ చల్లా ఓబులేసు శనివారం ఖాజీపేట ఎంఆర్‌ఎఫ్ కేంద్రం వద్ద ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వినియోగంలో లేని ప్లాస్టిక్ వస్తువులు, దుస్తులు, పాత పుస్తకాల అట్టలు, పాదరక్షలను సేకరించి వాటిని పునర్వినియోగించేలా చేస్తామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 6 నాటికి వస్తువులను ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లకు అందించాలని కోరారు.

వెంకన్న ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

గార : గారలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం దేవతా విగ్రహాలతో గ్రామ పర్యటన అనంతరం ఉభయ వేదాంత డాక్టర్ చామర్తి బాలభాస్కరన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. సోమవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

తక్కువ వడ్డీకే రుణాలు

లావేరు: డీసీసీబీ ద్వారా రైతులకు, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు డీసీసీబీ రణస్థలం బ్రాంచ్ మేనేజరు వి.ప్రసన్నకుమారి అన్నారు. లావేరు పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 36 మందికి కోటి రూపాయల మేర ఎల్‌టీ రుణాలు మంజూరు చేశామన్నారు. కొత్తగా 212 మంది రైతులకు పంట రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 58 పైసల వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ సూపర్‌వైజర్ జి.పోలినాయుడు పాల్గొన్నారు.

నేరానికి శిక్ష తప్పదు


మాట్లాడుతున్న పీడీఎం కోర్టు జడ్జి శారదాంబ

శ్రీకాకుళం క్రైమ్ : చిన్నదైనా పెద్దదైనా ప్రతి నేరానికీ శిక్ష తప్పదని శ్రీకాకుళం పీడీఎం కోర్టు న్యాయమూర్తి కె.శారదాంబ అన్నారు. శనివారం బాపూజీ కళామందిర్‌లో జాగృతి- యువత కోసం ముగింపు కార్యక్రమం శ్రీకాకుళం సీడీపీఓ డీఎస్పీ వై.శృతి ఆధ్వర్యంలో రెండు పట్టణ పోలీస్ స్టేషన్ల సిబ్బంది నిర్వహించారు. సీఐ లెంక సన్యాసినాయుడు అధ్యక్షతన ముందుగా విద్యార్థులు, యువత ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలపై మాట్లాడించారు. అనంతరం విద్యార్థినులచే సాంస్కృతిక ప్రదర్శనలు చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వై.శృతి మాట్లాడుతూ యువత ఎటువంటి కేసుల్లోనూ చిక్కుకోకుండా కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ మెట్ట మల్లేశ్వరావు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహనరావు, ఎస్‌ఐలు బలివాడ గణేష్, వి.సందీప్ కుమార్, కె.లక్ష్మి, రాజేష్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఆదర్శ సమాజం లక్ష్యంగా పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో జాగృతి ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

రణస్థలం: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొనసాగుతోందని, ప్రజా సంక్షేమం కోసం నిరం తరం కృషి చేస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పిషిణి గ్రామ సచివాలయం పరిధిలో పెద్ద పిసిణి, చిన్న పిషిణి గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు పిన్నింటి సాయికుమార్, లంకపల్లి ప్రసాద్, మహంతి పెద్దరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్ రెడ్డి విశ్వేశ్వరరావు, పతివాడ లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సీజేగా శేషసాయి నియామకంపై హర్షం

శ్రీకాకుళం పాతబస్టాండ్: రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తిగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి నియామకంపైజిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాములు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వారు మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడం పట్ల కూడా ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గొంటి చంద్రమోహన్, ట్రెజరర్ ఎల్.నారాయణ, కార్యదర్శి లైబ్రరీ ఎం.భవానీ ప్రసాద్, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి భాస్కరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సత్కారం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా అందించిన విశిష్ట సేవలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బంగారు పతాకాన్ని అందుకున్న కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్‌ను జీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ప్రియాంక, జీల్ ఫౌండేషన్ అధ్యక్షుడు సత్య సాయి, ఉపాధ్యక్షుడు జాడ సాయి, సెక్రటరీ కె.శివ, సమాజ సేవకులు నంది, ఉమాశంకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. బడివానిపేటలో శనివారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కారి తాతారావు, నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, మూగి శ్రీరాములు, బగ్గు రాజారావు పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణ ప్రారంభం

గార : స్థానిక బుద్ధా స్కూల్‌లో నమ్మా అజీవ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 21 రోజుల స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాన్ని కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్టు డైరెక్టర్ డాక్టర్ ఎస్.గోపాలకృష్ణ మాట్లాడుతూ తొలి విడతగా బుడగట్లపాలెంలో యువతకు శిక్షణ అందించామని, రెండో విడతగా గార మండలంలో ప్రారంభించామన్నారు. అనంతరం సర్పంచ్ దంపతులు లలితా యర్రన్నలను సన్మానించారు.